అడల్ట్స్ ఓన్లీ కథ

# గెస్ట్‌హౌస్

భద్రాచలం నుండి నేరుగా ఆ గెస్ట్‌హౌస్‌కి చేరాలంటే ఒక బస్సు, ఆటో, పడవ కావాల్సిందే. అక్కణ్ణించి మళ్ళీ కాలినడకే శరణ్యం. అలాంటి మారుమూల ప్రాంతం అది.

రుషి, మాన్యత తనివితీరా నడుస్తున్నారు. హైదరాబాదులో జిమ్‌లకు పోయే అలవాటు లేదు ఇద్దరికీ. శారీరకశ్రమ అలవాటులేక ఎగరొప్పు వస్తోంది.

నేల ఎత్తుగా వుంది నడిచేకొద్దీ. వర్షాకాలం నీటి ప్రవాహాలు ప్రవహించి చారలు ఏర్పడ్డాయి. శ్రీరామగిరి గ్రామానికి సమీపంలో ఫారెస్ట్ గెస్ట్‌హౌస్‌కి వాళ్ళు వెళ్ళేది.

అంతకు ముందే ఏవో వానలు పడి చెట్లను బాగా తడిపేశాయేమో వనమూలికల వాసన. వాటిని పీలిస్తే ఏదో చైతన్యం, జీవ చైతన్యం కలుగుతుంది. ఊపిరి ఎగపీల్చి ''ఆహా ఎంత బావుంది'' అన్నాడు రుషి.

అదో వింత ప్రపంచంలా వుంది. ఆకుపచ్చని అడవి. ఏదో అరుపులు కిలకిలారావాలు వినవస్తున్నాయి. ''అదిగో గెస్ట్‌హౌస్'' వేలితో చూపింది. ఇద్దరి కళ్ళూ మెరిశాయి. బ్యాగులు భారంగా మోసుకొంటూ వెళ్ళారు. చెట్లమధ్య భూత్ బంగ్లాలా వుంది.

దానిముందు అలాగే చూస్తూ నిల్చున్నారు. చాలా పాత కట్టడం అది! చుట్టూ శిథిలమైపోయింది. లోపల ఎలా ఉంటుందో తెలీదు. 'ఫారెస్ట్ గెస్ట్‌అవుస్' అన్న బోర్డు ఒకటి పైన అవశానదశలో వేళ్ళాడుతోంది.

''ఛఛ ఇలా వుందేవిఁటీ''

ఆమెని చూసి ''లోపలకు వెళ్దామా ఎవరూ లేరా!'' అన్నాడు.

''అనవసరంగా వచ్చామేమో''

''భయపడుతున్నావా. మీ డాడీ పనిచేసిన ఏరియాయేగా ఇది''

''అవుననుకో కానీ ఇలా వుందేవిటీ గెస్ట్‌హౌస్, చిరాగ్గా అసహ్యంగా ఒంటరిగా'' అంది.


''ఇక్కడెవరూ ఉండరనుకుంటా. ఎవరో వాచ్‌మన్ ఉంటాడన్నారు ఎవరూ కనిపించరే! పోనీ శ్రీరామగిరి వెళ్ళిపోదామా. ఎందుకు రిస్క్''

ఆమె అయోమయంగా చూసి ''వద్దు, ఇప్పటికే వెలుగు తగ్గిపోయింది. చీకట్లో మళ్ళీ అంత దూరం నడవలేం. డాడీ చెప్పారుగా ములుగయ్య ఉంటాడని కాపుకాసుకుని, ఏడీ కనబడ్డే?''

రుషి సెల్ తీసి చూసాడు. ''సిగ్నల్ వస్తుంది థాంక్‌గాడ్'' అన్నాడు.

''డాడీ చెప్పారుగా శ్రీరామగిరి కొండలు దాటివస్తే సిగ్నల్ బానే వస్తుందని మాట్లాడదామా''

భీమవరపు పురుషోత్తం



బంగ్లా తలుపు దగ్గర చప్పుడయింది. షాక్ తిన్నారు. ఎవరో ముసలాడు బొమ్మలా నిలబడి వాళ్ళనే చూస్తున్నాడు! ఎలా ప్రత్యక్షమయ్యాడో తెలీలేదు.

మరబొమ్మలా నడుస్తూ సమీపించేడు. ''బాబోయ్'' అంది మాన్యత అతని కన్నుచూసి. తెల్లగా దయ్యం కన్నులా వుంది.

''పాత పారెస్టాపీసరు బాబు తాలూకా మీరు?'' అన్నాడు స్వరపేటిక అరిగిపోయిన గొంతుతో.

తేరుకుని ''ఆఁ.. అవును శ్రీనివాసరావుగారు పంపించారు. నీ పేరు ములుగయ్యా'' అన్నాడు రుషి.

''అవును బాబు వాచ్‌మన్ని ఇక్కడ. రండి లోపలికి'' అన్నాడు కదుల్తూ.

''నీ కన్నుకేమయింది?'' అడిగేడు.

''ప్లాటిక్ కన్ను ఎట్టించా బాబు అసలు కన్ను పోతే''

తలుపులు పూర్తిగా తెర్చాడు. కిర్రుమంటూ తెరుచుకున్నాయి.

''ఓ మైగాడ్'' అంది మాన్యత. ఎంత శుభ్రం చేసినా సహజస్వరూపం కోల్పోక శిధిలావస్థలో గబ్బిలాల వాసన కొడుతూ ఉంది. తలుపులు కిటికీలపై రంగుల అద్దాలు మెరుస్తున్నాయి. లైట్లు వేశాడు. ఏవో పాత ఫోటోలు మేకులు ఊడిపోయి వేళ్ళాడుతున్నాయి.

''హలో డాడీ ఎక్కడ వున్నారు'' అంటోంది మాన్యత ఫోనులో.

''ఇది ఫారెస్ట్ గెస్ట్‌హవుసా. చాలా పాతగా వుందే! గెస్ట్‌లకు ఫెసిలిటీస్ అవీ ఎలా మెయిన్‌టైన్ చేస్తున్నారు ఇక్కడ'' అన్నాడు రుషి ప్రపంచవింత చూస్తున్నట్టు.

''ఎప్పుడో బిటీషోళ్ళ కాలం నాటిది బాబూ ఇది. ఈ హాలు ఆ చిన్న గది ముందు వసారాయే వాడుకలో ఉన్నాయి. మిగతా గదులూ అవీ పూర్తిగా మూసేశాం. వాడ్డంలేదు. గబ్బిలాలు పందికొక్కులు నాశనం చేసేత్తన్నాయి. ఆలనా పాలనా లేదు. ఆఫీసర్లు భద్రాచలం నుంచి ఎప్పుడో వచ్చి ఎళ్ళిపోతారు. నేనే కదా బాబూ ఇక్కడ సచ్చిపోయేది'' గొణుక్కున్నాడు.

'అసలు నువ్వు బతికే ఉన్నావా?' అనుకున్నాడు మనసులో ఆ వాలకం చూసి.

''ఏదో ఇలా బతికున్నాను బాబూ. ఆరోగ్యం బాలే రోజులు ఈడ్చుకొస్తున్నానిలా'' కళ్ళుకళ్ళున దగ్గేడు.

'బాప్‌రే' అనుకున్నాడు రుషి. మనసులో మాటలు తెల్సిపోతున్నాయే ముసలాడికి.

''మరీ అంత ముసలాణ్ణి కాదు చూడ్డానికిలా వున్నా యాభై దాటలేదు వయసు'' తేరిపార చూసి అన్నాడు.

రుషి అదిరిపడ్డాడు. ఇంకేం అనుకోకూడదు మనసులో అనుకున్నాడు. అతని మాటలు కాకతాళీయమే కావాలని కోరుకొన్నాడు.

''ములుగయ్య ఉన్నాడు మమ్మల్ని లోపల కూర్చోబెట్టాడు. పాపికొండలు ట్రిప్పు వచ్చిన వాళ్ళం శ్రీరామగిరి నుండి తిరిగి భద్రాచలం పోయి ఏ టూరిజం గెస్ట్‌హౌస్‌లోనో దిగక ఈ అడవిలోకి ఎందుకు డాడీ'' గారాలు పోతోంది.

''రేపుదయమే బస్సు పట్టుకు భద్రాచలం చేరుకుని నీ ఇష్టం వచ్చిన చోట తిరుగమ్మా. నేను ఆఖరుగా పనిచేసి రిటైరయిన ప్లేసది. ఆ గెస్ట్‌అవుస్ మేము ఎప్పుడో ఆర్నెల్లకోసారి విజిట్ చేసేవోళ్ళం హెడ్డాఫీసు భద్రాచలమేగా. అక్కడ అడవి ఆ పరిసరాలు అన్నీ వింతగా చూడచక్కగా ఉంటాయ్. కొత్తగా పెళ్ళయిన జంట మీరిద్దరూ సరదాగా అలాంటి ప్లేసులు తిరిగితే థ్రిల్లింగ్‌గా ఉంటుందని ఈ ఒక్కరాత్రికి అక్కడ ఉండమని చెప్పానంతే! వాచ్‌మెన్ ములుగయ్య చూడ్డానికి అలా వున్నా చాలా మంచివాడు. మీకన్నీ అమరుస్తాడు. సరదాగా ఎంజాయ్ చేసిరండి, ఎప్పుడూ సిటీలు ఫైవ్‌స్టార్ హోటళ్ళు బీచ్‌రిసార్టులు అంటూ తిరిగితే లైఫ్‌లో థ్రిల్లేముంటుంది? ఇలాంటివి కూడా అప్పుడప్పుడు చూడాలి మరి సరేనా!'' కూతురుకి ఫోన్లో నచ్చజెపుతున్నాడు.

''మీ ఇద్దరికీ రాత్రికి ఈ రూము ఏర్పాటు చేశా బాబూ'' ములుగయ్య హోలునానుకుని వాడుకలో ఉన్న గది చూపించాడు. అది నీట్‌గా ఫర్నిష్ చేసివుంది. హమ్మయ్య అనుకున్నారు.

ఫ్రెషప్ అయ్యారు. టెంపరరీ వాచ్‌మన్ చంద్రయ్య సైకిల్ వేసికొని వచ్చాడు. పరిచయం చేసికొన్నాడు. ములుగయ్యతో వంట

## ఆచితూచి అడుగేస్తోంది

**హిందీ 'గజిని' ఇంకా విడుదల కాలేదు, అశిన్‌కి మంచి మంచి ఆఫర్లు బాలీవుడ్ నుంచి వస్తున్నాయి. వాటిలో చెప్పుకోదగిన తాజా సినిమా 'ఐసే కో తైసా'. ప్రియదర్శన్ దర్శకత్వంలో అక్షయ్ కుమార్ హీరోగా నిర్మాణం కానున్న ఈ కామెడీ సినిమాలో అశిన్ హీరోయిన్‌గా ఎన్నికైంది. ఆఫర్లు వచ్చిపడుతున్నా జాగ్రత్తగా వాటిని సెలెక్ట్ చేసుకుని అంగీకరిస్తోంది అశిన్.**



ఏర్పాట్ల గురించి మాట్లాడేడు. కొద్ది సమయం గడిచింది.

హాలువెనుక తలుపులు బిగించిన ఓ గది తలుపు గడియపై ఎందుకో చేయి వేసింది మాన్యత అనాలోచితంగా. లోపల ఏదో అలికిడి అయింది! ఆమె విస్మయంగా చూసి ఆగిపోయింది.

ములుగయ్య ''ఆ తలుపులు తెరవకండమ్మా! అంతా పాత సామాను. గబ్బిలాలు మొహాన తగులుతాయి'' అన్నాడు.

ఆమె రుషి వద్దకొచ్చి ''కాసేపు అడవిలో అలా తిరిగొద్దామా వెన్నెల్లో'' అంది. చీకట్లు అడవిని పూర్తిగా ఆధీనంలోకి తీసికొన్నాయి.

క్షణం ఆలోచించి ''రెడీ'' అన్నాడు రుషి నవ్వి.

''జాగ్రత్త పురుగూ పుట్రా ఉంటాయ్. సెంద్రయ్య వస్తాడు మీతో. మిమ్మల్ని దింపి ఊర్లోకి ఎళ్ళిపోతాడు. వంట ఏర్పాట్లు ఈడే సూడాలి'' అని ములుగయ్య లాంతరు ఇచ్చాడు. పురావస్తు త్రవ్వకాల్లో లభించినట్టు ఉందది.

వాళ్లు వస్తుంటే మసక వెలుగులో ములుగయ్య వంటగదిలో తనలో తను మాట్లాడటం చూసి ''ఎవరున్నారు అక్కడ?'' ఆశ్చర్యంగా అంది మాన్యత.

''ఆడంతేనమ్మా! ఎర్రిమాలోకం. ఆడిలో ఆడే మాటాడుకొంటాడు. అదో జబ్బు'' అని అక్కడితో ఆగిపోయాడు చంద్రయ్య ఏదో దాస్తూ!

సాయంత్రం వచ్చిన దారినే నడిచారు. శ్రీరామగిరి గుడ్డిదీపాల మధ్య మెరుస్తుంది. ఒక చోట ఆపి ''ఇక్కడ బావుంటుంది కూర్చోండి. ఆ మద్దిచెట్లకేసి పోకండి సార్!'' అనేసి సైకిలెక్కి చీకట్లో కల్సిపోయేడు.

వాళ్ళకు ఎందుకో అక్కడ నచ్చలేదు. మద్దిచెట్ల నడుమ ప్రశాంతంగా కనిపించింది. అక్కడికి వెళ్ళి ఎత్తుగా ఉన్న చోట కూర్చున్నారు.

''పడవ ప్రయాణం పాపికొండలు చాలా బావున్నాయి. పొద్దుటే భద్రాచలం వెళ్ళిపోవాలి రుషి'' అంది అతణ్ణి హత్తుకొని.

''వెళ్ళిపోదాం. ముందు మీ డాడీ చెప్పిన ఈ ట్రిప్పు ఎంజాయ్ చేయి'' అన్నాడు. అతడి వళ్ళో వాలింది. వెన్నెలపడి ముఖం కొత్తగా మారింది. ముఖాన్ని దోసిళ్ళతో అందుకొని వెన్నెల రుచి చూసాడు. అడవిలో ఒంటరిగా ఆ రెండు మేనులు స్పర్శలో అనుభూతిని పొందుతున్నాయి.

గాలి ఐస్‌లా చల్లగా వుంది. మిణుగురు పురుగులు ఎగురుతూ చుట్టూ ఆడుకొంటున్నాయి. ఉన్నట్టుండి వాటిల్లోంచి కళ్ళు కనిపించాయి రెండు. మాన్యత చూసి కెవ్వుమంది. గట్టుపై లాంతురు జారిపడింది.

నవ్వు వినిపించింది. గాజులు సవ్వడి చేశాయి. చీకట్లో స్త్రీ అని తెలుస్తుంది. రుషి లాంతరు అందుకొని ఎత్తిపట్టి ''ఎవరూ ఎవ్వరూ'' అని అరిచాడు. వత్తి బాగా పెద్దది చేశాడు.

''నే...నేనేనండి రతిని'' అంది ఒక అప్సరస ప్రత్యక్షమయి. లాంతరు దీపకళిక పడిలేచి వణుకుతోంది. ఆ వెలుతురులో ఆమె అందానికి అప్రతిభుడై . ''మీరెవరూ!'' అన్నాడు.

''ములుగయ్య పెళ్ళాన్ని, ఊర్లోండి వస్తున్నా. ఇగో ఇవట్టుకు రమ్మని చంద్రయ్య చేత కబురంపాడు. మిమ్మల్ని చూసి ఆగి పోయాను'' చేతిలో వాలుగచేపల గుత్తి చూపించింది: చాలా నైపుణ్యంగా తాటికమ్మకి అల్లారు వాటిని. ''రసపట్టులో ఉన్నారే! చమించండి'' అంది నవ్వి. 'రసపట్టు' అన్న పదాన్ని ఆమె పలికిన తీరుకు సిగ్గుతో నవ్వుకున్నారు.

ఆమె ములుగయ్య భార్యేంటి అని విస్తుపోయి చూస్తున్నారు. ముప్పై దాటన్నట్టుంది ఆమె వయసు. ''ఈ చేపలు శబర్లో పట్టినయి అండి. చాలా రుచిగా ఉంటాయి. శబరి చేపలు'' అంది. లాంతరు వెలుతుర్లో పరీక్షగా చూశాడు రుషి ఆమెని.

చీర బొడ్లో దోపింది. లోతయిన బొడ్డు చుట్టూ పొత్తిక

## మీనాకి మంచిరోజులు!

**ఒకప్పుడు ఓ ఊపు ఊపిన మీనా ఇప్పుడు చాలావరకు తెరమరుగైంది. అయితే బుల్లితెరకి వచ్చి కొంతలో కొంత బిజీగానే వుంటూ వస్తున్న మీనాకి మళ్లీ చాలా కాలానికి రజనీ చిత్రంలో చాన్స్ వచ్చింది. 'కథానాయకుడు' (కుచేలన్) సినిమాలో మీనా కూడా నటిస్తోంది. అయితే ఇందులో ఆమె రజనీకి జంటగా కాదు, జగపతి బాబుకి జోడీగా నటిస్తోందిట. ఈ సినిమా గనక ఆమెకి మంచి పేరు తెస్తే కెరీర్‌కి సెకండ్ ఇన్నింగ్స్ మొదలైనట్టే.**



డుపు పాలనురుగులా చుట్టుకొని ఉంది. ఆకాశమంత జఘనం, కవ్వించే చేపకళ్ళు పాలభాగంపై చెక్కిళ్ళపై ఆడుకుంటున్న ముంగురులు రతి రతీదేవిలానే వుంది. చీకటిలో అస్పష్టంగా కనిపిస్తోంది.

మాన్యత ప్రశంసగా చూస్తోంది రతిని. ఎంత అందంగా వుంది. ఎలా మెరిసిపోతుంది. లాంతరు వెలుగులో దేవకన్యలా అనుకొంటూ ''నీ వయసు తక్కువగా వుంది! మీ ఆయన బాగా వయసయిపోయినట్టున్నాడు'' అంది ఆశ్చర్యంగా.

''ఇష్షూ- ఏం చెప్పమంటారమ్మా తలరాత. మాది కూనవరం. మా అయ్య రైతు. వీడికి నెలజీతం వస్తుంది గవర్నమెంటు ఉద్యోగం అని వీడికిచ్చి పెళ్ళి చేసేడు. పెద్దోడు వద్దయ్యా అని నేను మొత్తుకుంటున్నా వినలేదు. పిల్లలు కూడా లేరు మాకు. ఈ జన్మకింతే అని సరిపెట్టుకున్నా! వస్తానమ్మా తొందరగా వచ్చేయండి మళ్ళీ సీకటి'' అనేసి వెళ్ళిపోయింది. చీకట్లో నడవటం వాళ్ళకు బాగా అలవాటులా వుంది.

రుషి నోరావలించి చూస్తుంటే ఆమె చురుక్కున చూసి ''మిణుగుర్లు దూర గలవు జాగ్రత్త నోటిలో'' అంది. ఇద్దరూ నవ్వుకున్నారు. చీకటి 'గుయ్' మంటూ శబ్దం చేస్తోంది. మెరిసే చందమామను కారుమేఘం వచ్చి మింగేసింది.

★ ★ ★

రుషి స్నానానికి వెళ్ళాడు. రతి వచ్చి సబ్బు అందించింది. వేళ్ళు తగిలాయి. ఒళ్ళు పులకరించింది. ''వీపు తోమమంటావా బాబూ!'' అంది కుచ్చిళ్ళు ఎగదోపి.

నీళ్ళు బావిలోంచి తోడిపెట్టిందేమో జాకెట్ తడిసి గుండ్రటి భుజాలు మెరుస్తున్నాయి. ఎద వరద గోదార్లా ఉంది. ''అబ్బే వద్దు వద్దు'' అన్నాడు ఉబ్బి తబ్బిబ్బై ''ఇష్షూ'' అని నిట్టూర్చి వెళ్ళిపోయింది.

చేపలకూరతో భోజనాలు చేసి బయట వరండాల్లో విశ్రాంతిగా కూర్చున్నారు రుషి, మాన్యత. తినేటప్పుడు వంటగదిలో మసకచీకటిలో వాళ్ళే వడ్డించుకుతిన్నారు. వంటకాలు అద్భుతంగా ఉన్నాయి. రతి మొగుడికి దూరదూరంగా తిరగటం, మాట్లాడకపోవటం చూసి అతడిపై ఆమెకు ఏహ్యా భావం అని అర్థం అయింది. దాంతో వాళ్ళు కూడా ఒకరిముందు మరొకరి ప్రస్తావన తేకుండా జాగ్రత్త పడ్డారు.

''ములుగయ్యా వంటలు బావున్నాయి. మీ ఆవిడ వండినట్టున్నాయి'' అన్నాడు రుషి ఉండబట్టలేక.

చటుక్కున తలెత్తి ''అవును బాబూ చంద్రయ్య సెప్పాడా మా ఆవిడ గురించి! నిజంగా అది వంటలు చాలా బాగా చేస్తుంది. వాలుగ చేపల కూర అది వొండినట్లు మా ఊరిలో ఎవ్వరూ సేయలేరు. గలగలా మాట్లాడుతుంది, పిచ్చిది'' అంటూ చెప్పుకుపోతున్నాడు. కళ్ళల్లో నీళ్ళు తిరుగుతున్నాయి.

టేబిల్‌ఫ్యాను గరగరా తిరుగుతోంది. కరెంటు డిమ్‌గా వుంది. బల్బులు ఎర్రగా వెలుగుతున్నాయి. బ్రిటీషు వాళ్ళ కాలంనాటి లైట్లు ఫ్యాన్లు అవి. ములుగయ్య ఏదో పని గుర్తొచ్చి లేచి వంటింట్లోకెళ్ళాడు. లోపల్నుండి రతి వచ్చి తాంబూలాలందించి వాళ్ళెదురుగా స్టూలుపై తాంబూలం నములుతూ కూర్చుంది వయ్యారంగా. రుషిని చూసి కళ్ళతో నవ్వింది.

గాలివేగం పెరిగింది. పొదల్లోంచి కీచురాళ్ళు అరుస్తున్నాయి. దూరంగా చెట్లలోంచి నక్కలు ఊళపెడుతున్నాయి.

ఏదో చలి దాగుంది ఆ వాతావరణంలో. వెన్నెల మాత్రం ధాటిగా కురుస్తుంది.

''మీ పెళ్ళయి ఎన్నాళ్ళయింది?'' అంది రతి ఆసక్తిగా.

''ఎన్నాళ్ళేముంది. నెల అంతే! భద్రాచలం టూరు వచ్చాం హైదరాబాదు నుంచి సరదాగా. వీళ్ళ నాన్నగారు, ఇక్కడ అడవి ప్రకృతి సౌందర్యం బావుంటుంది వెళ్ళమంటే వచ్చాం. నిజంగా చాలా బావుందిక్కడ. ఏదో వింత వాతావరణం కన్పిస్తుంది. మళ్ళీ ఇలాంటిది చూడలేం'' అన్నాడు.

''కొత్తవాళ్ళకు పట్నం వాళ్ళకు ఇక్కడ సరదాగా ఉంటుంది. మీ అసుంటోళ్ళు వస్తే మాకు పండగే. జంట అంటే మీలా ఉండాలి చిలకాగోరింకల్లా. మా జంటా ఉంది ఎందుకు దండగ'' అని మళ్ళీ మొదలెట్టింది. కలువకళ్ళల్లో దైన్యం.

ఇంతలో చంద్రయ్య వస్తూ కనిపించాడు దూరంగా సైకిల్ తొక్కుకుంటూ. రొప్పుతూ వచ్చి ఆగాడు. ''ఒరే ములుగే! అమ్మగారికి అయ్యగారికి పక్క అదీ శుభ్రంగా ఏర్పాటు చేసేవా. కొత్త దంపతులు- అపురూపంగా చూసుకోవాలి మనం. నీ ఎర్రి గొణుగుడుతో వాళ్ళకు యిసుగు తెప్పించకు. ఏదన్నా మంచి కబుర్లు సెప్పు. ఏది బాగాలేకపోయినా ఆళ్ళ నాన్నగారినుండి మనకు మాటొత్తదిరా'' అన్నాడు.

దంపతులు తలలు తిప్పేసరికి రతి లోపల బెడ్‌రూములో పరుపు అదీ దులుపుతూ కనిపించింది. అగరొత్తులు వెలిగించి పక్కపై పూలు

## రూటు మారింది

**నవనీత్ కౌర్ పేరు పాపులరేగానీ వేషాలు మాత్రం అంతంత మాత్రమే. హీరోయిన్‌గా పరిచయమై ఆ తర్వాత ఐటమ్ గాళ్‌గా కూడా ట్రై చేసినా చెప్పుకోదగిన ఫలితం లభించలేదు. తమిళంలో కూడా ఆఫర్లు వచ్చాయిప్పుడు. అక్కడి కెరీర్ సంగతి అలా వుంచితే- టాలీవుడ్‌లోనే తన రూటు మారుస్తోంది నవనీత్. ఇంత కాలం గ్లామరస్ డాల్‌లా కనిపించిన ఆమె 'జాబిలమ్మ' అనే సినిమాలో సంప్రదాయబద్ధంగా కనిపించే గృహిణి గెటప్‌లో నటిస్తోంది. నవనీత్ లాంటి గ్లామరస్ స్టార్‌కి ఈ పాత్ర ఎలాంటి మేలు చేస్తుందో చూడాలి.**



చల్లింది.

''పర్లేదు. మాకేం ఇబ్బంది కలగలేదు. అంతా బావుందిక్కడ వర్రీ అవకండి ఒక్క రాత్రేగా మేం ఉండేది'' కూల్‌గా చెప్పాడు రుషి.

ములుగయ్య వచ్చి ''అమ్మగారి నాన్నగారు ఫోను చేసి అన్నీ చెబుతూనే ఉన్నారు. అన్నీ సిద్ధం చేసేశాను. బెడ్‌రూం సర్దిపెట్టాను. అగరొత్తులు వెలిగించాలి. పువ్వులు గంపలో పోసి పెట్టాను, పక్కపై సర్దాలి వాటిని'' చెబుతున్నాడు. రతి లోపల అన్ని పనులూ చేస్తుంటే ఇద్దరూ సిగ్గుతో కళ్ళతో నవ్వుకున్నారు.

చంద్రయ్య మిఠాయిలు పట్టుకొచ్చాడు. మాన్యతకు వింతగా ఆహ్లాదంగా వుంది ఆ వాతావరణం ఆ మనుషులు. బైట చీకటి. మిణుగుర్లు నేలపై చుక్కల్లా మెరుస్తున్నాయి. చెట్లు భూతాల్లా గాలికి తలలూచుతున్నాయి. చలి పుడుతుంది అంతలోనే వేడి పుడుతుంది. గెస్ట్‌హౌస్ గోడలు పైకప్పు చూస్తూంటే ఏదో భయం మాత్రం వేస్తుంది.

చంద్రయ్య వెళ్ళిపోయాడు. ములుగయ్య తల గోక్కుంటూ బెడ్‌రూంలోంచి వస్తున్నాడు ''ఎవరో అన్నీ సర్దేశారు.. నేనేనేమో'' అంటున్నాడు.

''ఇంకెవ్వరూ! చాలా ఫాస్టోయ్ మీ ఆవిడ!'' అన్నాడు రుషి నవ్వుతూ అర్థోక్తిగా.

అయోమయంగా పళ్ళికిలించాడు ములుగయ్య, పెళ్ళాం ప్రసక్తి రావటంతో. పళ్ళు చూసి భయం వేసింది ఇద్దరికీ నల్లగా ఏదోలా ఉన్నాయవి పుచ్చిపోయి.

మాన్యత మంచినీళ్ళకోసం వంటగదిలోకెళ్ళింది. రుషి ఒంటరిగా ఉన్నాడు గదిలో. ''అగరొత్తులు గుబాళిస్తున్నాయా బాబూ!'' ఘల్లున నడుస్తూ వచ్చింది రతి. అసలీమె ములుగయ్య భార్యేనా అనుకున్నాడు ఆ సౌకుమార్యం చూసి.

''చాలా మంచి సువాసన వస్తున్నాయి'' అన్నాడు నవ్వి. ఆమె ఎదురొత్తులు కళ్ళు చెదరగొడుతున్నాయి. అతడి చూపులకు జార్చిన పవిట సరిచేసుకుంది నవ్వి. అది నవ్వు కాదు మన్మథుడి శరాఘాతం. మతిపోయింది. ఎంతయినా మగవాడాయె. వళ్ళంతా కరెంటు పాకింది అంగాంగాలు చూసి. తను ఏ పని చేస్తున్నా రాసుకుపూసుకు తిరుగుతుంది! ఎందుకిలా రెచ్చగొడుతుంది నన్ను? అనుకున్నాడు నియంత్రించుకొని. ఇంతలో మాన్యత వచ్చింది. ''ఇక్కడున్నావా ఈ నీళ్ళు మంచివేనా?'' అంటోంది రాగిమగ్గు తెచ్చి.

''మంచివేనమ్మా! నేనే పట్టా శబరిలో. బావుంటాయి తీయగా'' నవ్వింది ముంగురులు సవరించుకొని.

''ఇక్కడేం చేస్తున్నావు నువ్వు'' చిరుకోపం ప్రదర్శించింది.

''ఇందాక బెడ్‌లైటు వేయటం మరిచానమ్మా! సారు ఒక్కరే వున్నారు కదాని కాస్త కబుర్లు సెపుతున్నాను. అయినా మీ ఇద్దరి మధ్యా నేనెందుకు పానకంలో పుడకలా. నాకు మా ఇంటాయన ఉన్నాడుగా ముసలోడయినా ముతకోడైనా కట్టుకున్న పాపానికి భరించాలిగా - ఆడదాని బతుకింతే! ఎక్కడున్నావయ్యా ఇగో వస్తున్నా'' అంటూ బెడ్‌లైటు వేసి, మూతి తిప్పుకుంటూ వెళ్ళిపోయింది.

ఇద్దరూ నవ్వుకున్నారు. కిటికీలోంచి చెట్లు చీకటి ముసుగు కప్పుకుని వున్నాయి. కొద్దిసేపు తర్వాత ఎక్కడో ఏదో ఎండిన ఆకులు కాళ్ళకింద నలిగిన చప్పుడు గాజుల సవ్వడి అయినట్లయి భయం వేసి తలుపులు బిడాయించేశారు.

అగరుపొగ గదిలో మూడ్ రప్పించింది. ఆమె పెదాలు దొండ పళ్ళలా ఊరిస్తోంటే హత్తుకుని రుచి చూశాడు. బంగారు పళ్ళెంలా మెరుస్తున్న వీపు తడిమాడు. మగతనం ఉట్టిపడుతున్న అతడి గుండెలపై వాలి ప్రేమ స్పందన విని కళ్ళు అల్లార్చింది.

నడుం వంపు మీటితే ఇంద్రధనస్సులా వంగింది బెడ్‌పై. పొత్తికడుపుపై అధరాలు అమర్చాడు వెచ్చగా. ఆమె పయ్యెద కడలి కెరటాన్ని మించింది. అతడి వేళ్ళు విద్వాంసుడిలా కదిలిపోతున్నాయి, నడుం వంపు నుండి జారిపోతే ఆ వైశాల్యానికి కొత్తగా విస్మయం చెందిపోయాడు.

చెంపలు ముద్దాడి ''ఇంకెందుకు ఆలస్యం'' అన్నాడు చెవిలో. ఫక్కున నవ్వి నెమలి ఈక నేత్రాల్లోంచి లోతుగా చూసింది. అతడూ కళ్ళతోనే ప్రతిస్పందించాడు. లైటు ఆరిపోయింది. బెడ్‌లైట్ కాంతిలో శృంగార రసాధిదేవతలా అతణ్ణి అల్లుకుపోయింది. పువ్వులు మేమేం పాపం చేశాం మధ్యలో అంటూ విలపించాయి.

కిటికీ తలుపు రంధ్రాల్లోంచి రెండు కాటుక కళ్ళు గదిలో మసక చీకటిలో స్టాండుకు వేళ్ళాడుతోన్న ఆ ఇరువురి దుస్తులు, పట్టె మంచంపై జరిగే తంతు చూస్తూనే వున్నాయి రాత్రంతా!

★ ★ ★

రాత్రి రొమాంటిక్‌గా గడిచింది.

ఉదయాన్నే లేచి త్వరత్వరగా రెడీ అయి సామాను సర్దుకొని బయల్దేరారు. చిత్రంగా చంద్రయ్య తప్ప ఎవరూ కన్పించలేదు! చెట్లపై పక్షులు గోలగోలగా అరుస్తున్నాయి. ఉదయ రాత్రికి భిన్నంగా వుంది.

చంద్రయ్య కాఫీ టిఫిన్లు పట్టుకొచ్చాడు. ములుగయ్య ఊర్లోకి వెళ్ళాడని చెప్పాడు. అవి తిని అతడ్ని తీసుకుని బస్సులు ఆగే సెంటర్‌కు బయల్దేరారు. వెళ్ళేటప్పుడు ఆ పరిసరాలు తనివితీరా చూసుకున్నారు.

ఉదయం ఎండ పడుతున్నా రాత్రి చీకటి దైన్యం ఇంకా ఏదో పరిసరాల్ని వదలనట్టే అనిపించింది. ''రాత్రి వాలుగ చేపల కూర మా ఇంటిదానిచేత నేనే వండించి తెచ్చాసార్ బావుందా'' అన్నాడు చంద్రయ్య బ్యాగులు భుజాన మోస్తూ.

వాళ్ళు తెల్లబోయి ఏదో అనబోయేంతలో దూరంగా మద్ది చెట్ల మధ్య ములుగయ్య నిట్టూరుస్తూ కనిపించేడు.

''ఏం చేస్తున్నాడు ములుగయ్య అక్కడ?'' అన్నారు ఆశ్చర్యంగా. రాత్రి వాళ్ళు కూర్చున్న గట్టుదే!

''అదో పిచ్చి బాబూ ఆడికి. పెళ్ళాం రంభలా ఉంటుంది. ఈడు దెయ్యంలా వుంటాడు. అదంటే పాణం పెడతాడు. దేవతలా ఆరాధిత్తాడు. దానికేమో ఈడి పొడే గిట్టదు. ఆళ్ళ బాబు దాన్ని ఈడికిచ్చి గొంతుకోశాడు. దానికి మీలాంటి పట్నం బాబులంటే మోజు! ఈడితో కాపరం సెయ్యలేక, సమాజానికి భయపడి ఎవడితోనూ లేచిపోలేక నలిగిపోయిందది''

''మరి అక్కడేం చేస్తున్నాడు. ఆమె ఏది?''

''ఇంకెక్కడి ఆమె బాబూ, ఎప్పుడో ఆ బెంగతో చచ్చిపోయిందది ఉరిపెట్టుకుని! కోరికలు తీరక దెయ్యమయి అడివిలో బంగ్లాలో తిరుగుతుందని సెప్పుకుంటారు.. ఆడు సగం పిచ్చాడై, ఆమె ఉన్నట్టే ఆడిలో ఆడు ఏదో మాట్లాడుకొంటూ తిరుగుతుంటాడు. ఇప్పుడు ఆడు కూర్చుంది ఆమె సమాధి పక్కనే'' అన్నాడు చంద్రయ్య విషాదంగా.

భార్యాభర్తలిద్దరూ పక్కలో బాంబులు పడ్డట్టు అదిరిపడి ముఖముఖాలు చూసుకున్నారు.

☆

